క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

సూర్యాపేట : ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ సంఘం 2025 క్యాలెండర్‌ను కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా విద్యాధికారి భాను నాయక్, ప్రిన్సిపాల్స్ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పెరుమాళ్ల యాదయ్య, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, కార్యదర్శి విజయ నాయక్, సంయుక్త కార్యదర్శి రాజమోహన్, కోశాధికారి పాండయ్య, మద్దిమడుగు సైదులు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ ఐక్యత సభను జయప్రదం చేయాలి

భానుపురి : ఆలేరులో ఈనెల 22న జరిగే పీవైఎల్ ఐక్యత సభను జయప్రదం చేయాలని ఆ సంఘం సూర్యాపేట జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు. సోమవారం పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2013లో పీవైఎల్ సంఘం నుంచి చీలిపోయిన కొందరు తిరిగి ఈ నెల 22న ఆలేరులో జరిగే సభలో ఐక్యం కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు వీరబోయిన లింగయ్య, పెద్దింటి అశోక్ రెడ్డి, ప్రవీణ్, రాజేష్, మునీష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం పరిశీలన



చెట్లముకుందాపురంలో వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

పెన్‌పహాడ్ : క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని డీఎంహెచ్‌ఓ కోటాచలం అన్నారు. సోమవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చెట్లముకుందాపురంలో నిర్వహిస్తున్న నిక్షయ శివర్ శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి స్రవంతి, నాజియా, శ్రీశైలం, హెచ్‌ఈఓలు బూతరాజు శ్రీనివాసులు, చంద్రశేఖరరాజు, ల్యాబ్‌టెక్నీషియన్ లింగాల రాజు, ఇందిర, సునీత, ప్రసాద్, మాధవరెడ్డి, నాగలక్ష్మి, లూర్థమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మద్దిరాల మండల అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్



మద్దిరాల : బీజేపీ మండల నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన వద్దాణం కిరణ్‌కుమార్ సోమవారం ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, జిల్లా కన్వీనర్ రవికుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వాలని రైతుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న రైతులు

ఆత్మకూర్(ఎస్) : ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు వట్టిపోతున్నాయని, పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని రామోజీ తండాలో ఎస్సారెస్పీ కాల్వ వద్ద సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. వారబందీ విధానంలో నీటిని వదులుతుండడంతో చివరి భూములకు చేరడంలేదని తెలిపారు. కార్యక్రమంలో రైతులు బిక్కు నాయక్, తంగెళ్ల శ్రీనివాస్ రెడ్డి, సామ సత్తిరెడ్డి, బొడ్డు శ్రీను, జెత్య, శ్రీను పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలు అమలు చేయాలి

తుంగతుర్తి : అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సోమవారం సింగారంతండాకు చెందిన గిరిజనులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ సర్పంచ్ పద్మశంకర్‌నాయక్, బుక్యా శ్రీనునాయక్, నాగునాయక్, చెన్ను నాయక్, గోపగిని వెంకన్న పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ బహూకరణ

ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంచినీటి వసతి కోసం అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ దండా వెంకటరెడ్డి వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. వెంకట్ రెడ్డి మనవడు క్రిషయ్ మందడి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఉపాధ్యాయులకు ఫిల్టర్‌ను అందజేశారు.

భవనం నిర్మించి.. ప్రహరీ మరిచారు

- పెన్‌పహాడ్‌లోని కస్తూరిబా పాఠశాలకు కొరవడిన రక్షణ
- ప్రహరీ నిర్మించకపోవడంతో పాఠశాల ఆవరణలో సంచరిస్తున్న పశువులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు



పెన్‌పహాడ్‌లోని కస్తూరిబా పాఠశాల

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి ప్రహరీ లేకపోవడంతో విద్యార్థినులకు ఇబ్బందులు తప్ప డం లేదు. మండల కేంద్రంలోని కేజీబీవీలో 277 మందికి పైగా విద్యార్థినులు చదువుకుంటున్నారు. కేజీబీవీకి భవన నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నా.. భవనం చుట్టూ రక్షణగా ప్రహరీ నిర్మాణం మాత్రం చేపట్టలేదు. దీంతో విద్యార్థినులు తీవ్ర అసౌకర్యానికి, భయాందోళనకు గురవుతున్నారు. ప్రహరీ లేకపోవడంతో పాఠశాల ఆవరణలో పశువులు సంచరిస్తున్నాయి.

క్రీడలకు దూరం..

కేజీబీవీ భవనం ఎదుట ప్రహరీ లేకపోవడంతో విద్యార్థినులు క్రీడలకు దూరమవుతున్నారు. పాఠశాలకు ఆటస్థలం ఉన్నప్పటికీ ఆటలు ఆడించలేని పరిస్థితి నెలకొంది. ప్రహరీ లేక విద్యార్థినులు పాఠశాల ఎదుట ఆటలు ఆడేందుకు ఇబ్బందిగా మారింది. పైగా వారికి రక్షణ కొరవడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కేజీబీవీ చుట్టూ ప్రహరీ నిర్మించాలని ప్రజలు, విద్యార్థినులు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

కేజీబీవీ భవనం ఎదుట ప్రహరీ నిర్మాణం చేపట్టాలని ఇప్పటికే అధికారులను కోరడం జరిగింది. ప్రహరీ లేకపోవడంతో కేజీబీవీ భవనానికి రక్షణ లేకుండాపోయింది. దీంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు.

– నకిరేకంటి రవి, ఎంఈఓ

కలెక్టరేట్ ఎదుట గీత కార్మికుల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గీత కార్మిక సంఘం నాయకులు

భానుపురి : కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఆధారపడి సుమారు 5 లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో గీత కార్మికులకు ప్రకటించిన విధంగా 22 డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ ప్రభుత్వం ఏడాదిగా ఒక్క కాటమయ్య రక్షణ కవచం కిట్లు తప్ప ఇతర హామీని అమలు చేయలేదని తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్గూరి గోవింద్, ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, అయితగాని రాంబాబు గౌడ్, ఉపాధ్యక్షుడు అబ్బగాని భిక్షం, గునగంటి కృష్ణ, సహాయ కార్యదర్శి బత్తుల జనార్దన్, జెర్రిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, నాగమల్లయ్య, కాశయ్య, సైదులు, ఇస్తారి, మల్లయ్య, శ్రీనివాస్, పరశురాములు, పిచ్చయ్య, చంద్రయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు అప్పగింత

తుంగతుర్తి : పోగొట్టుకున్న సెల్‌పోన్లను మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు సీఐ శ్రీనునాయక్ సోమవారం అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్ వివరాలను సీఈఐఆర్ అప్లికేషన్ నందు నమోదు చేసి మొబైల్‌ను ట్రేస్ చేసి, పట్టుకొని ఫిర్యాదుదారులకు అప్పగించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు సీఈఐఆర్ ద్వారా మొత్తం 21 సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతికుమార్, పోలీస్ సిబ్బంది సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

సూర్యాపేటటౌన్ : మైనర్లకు వాహనాలు ఇచ్చి తల్లిదండ్రులు, స్నేహితులు ఇబ్బందులకు గురికావద్దని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల, అతి వేగంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

అర్వపల్లి : రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్ఐ సీహెచ్. బాలకృష్ణ కోరారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక వైజంక్షన్‌లో ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ద్విచక్ర వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అశోక్, శ్రీను, సతీష్, శ్రీనివాస్, మహేష్, మణి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ పార్టీలో చేరిక

నాగారం : డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దారం శ్రీనుతోపాటు మరికొంత మంది సోమవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరారు. ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, మాజీ సర్పంచ్ యానాల సుధాకర్‌రెడ్డిలు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు సంపెట కృష్ణమూర్తి, నాతి ఉప్పలయ్య, కళింగారెడ్డి, లింగారెడ్డి, దందోలు ధనుంజయ్, గోవర్దన్, పల్లేర్ల సోమయ్య, శ్రీను, సైదులు, వీరాచారి, జాని, వెంకన్న, లింగయ్య, సోమలింగం, కృష్ణ, సోమయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు భావిపౌరులుగా ఎదగాలి



పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న రమేష్ రెడ్డి

చివ్వెంల : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి భావిపౌరులుగా ఎదగాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న చివ్వెంల మండల బీసీ సోషల్ వేల్ఫేర్ బాలుర రెసిడెన్సియల్ గురుకుల పాఠశాలను సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, అదనపు తరగతి గదులు నిర్మించాలని తెలపడంతో సానుకూలంగా స్పందించిన ఆయన, నిర్మాణ ఖర్చులను అంచనా వేసి పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సువెన్ ఫార్మసీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

సూర్యాపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడేలా కృషి చేస్తోందని పర్యాటక అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి సూర్యాపేట మండలం బాలెంల గ్రామానికి చెందిన సంగాని జనార్దన్ ఆధ్వర్యంలో సుమారు నాలుగు వందల మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో బాలెంలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి రమేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ నాయుడు, రహీమ్ తుల్లా, ఉప్పల శ్రీనివాస్, మారేపల్లి ప్రభాకర్, శివరాత్రి బుచ్చిరాములు, ఆలకుంట్ల మల్లయ్య, రూపాని రమేష్, విద్యాసాగర్, నరసింహారెడ్డి, మామిడి మల్లయ్య, లక్ష్మయ్య, ఓర్సు లింగయ్య పాల్గొన్నారు.

ట్రస్ట్ నుంచి నలుగురు సభ్యుల తొలగింపు

సూర్యాపేటటౌన్ : నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న యర్రంశెట్టి ఉపేందర్, కొండ్లె రంగయ్య, అంతటి విజయ్ కుమార్, వెంపటి పురుషోత్తంలను శ్రీఅయ్యప్ప స్వామి ట్రస్ట్ నుంచి తొలగిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ బెలిదె శ్రీనివాసులు తెలిపారు. సోమవారం శ్రీస్వామి అయ్యప్ప దేవాలయం, శ్రీస్వామి అయ్యప్ప భజన మండలి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామి అయ్యప్ప ట్రస్ట్‌లో నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న నలుగురు సభ్యులను తొలగించినట్లు ఆదివారం జరిగిన ట్రస్ట్ సభ్యుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మెజార్టీ సభ్యుల ఆమోదంతో నలుగురు సభ్యుల ప్రాథమిక సభ్యత్వం రద్దు చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ట్రస్ట్ కార్యదర్శి ఎల్గూరి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, జేపీటీ స్వామి, సంపత్ స్వామి, భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు

మంత్రి కోమటిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న బోయిలపల్లి రేఖ, స్థానికులు

అర్వపల్లి : అర్వపల్లిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరగకుండా చూస్తానని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించడంతో స్థానికులు సోమవారం స్థానిక వైజంక్షన్‌లో మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేఖ చారిటబుల్ ఫౌండర్ డాక్టర్ రేఖ బోయలపల్లి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, మేకల రాంబాబు, మామిడాల రాజలింగం, వనం రమేష్, దావుల లింగయ్య, సుధాకర్, కుంభం మధుసూదన్, సతీష్, నల్లగుంట్ల శ్రీనివాస్, గజ్జి శంకర్, కోటి ప్రసాద్, ఉపేందర్, మహేష్, పొన్న శ్రీనివాస్, ప్రవీణ్, నరేష్, పున్నం శ్రీనివాస్, సురేష్, శేఖర్, గుడిసె కిరణ్, వీరయ్య, స్థానికులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నెలకు సరిపోను నిత్యావసర సరుకులను అనాథ, పేద విద్యార్థులకు సోమవారం పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, విమల, అంజలి, నాగయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరయ్య, బిగ్ హెల్ప్ సంస్థ కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి. మల్లేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కోడూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కొత్త ఫీడర్ నిర్మాణంలో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ ఏఈ వాస శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ తిరుమలగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. సోమవారం తొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జూనియర్ కళాశాలలో 200 మంది విద్యార్థులు చేరి కళాశాలను బలోపేతం చేయాలన్నారు. కళాశాలలో చేరిన విద్యార్థులందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. తొండ గ్రామంలో రూ.300 కోట్లతో త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం ప్రారంభమవుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య, జూనియర్ కళాశాల లెక్చరర్లు శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రాజమోహన్‌రావు, పుల్లయ్య, దయాకర్, శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పేరాల వీరేష్, జమ్మిలాల్, గోపాల్‌రెడ్డి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై నేటి నుంచి గ్రామసభలు

అర్వపల్లి : సంక్షేమ పథకాలపై మంగళవారం నుంచి ప్రజాపాలన గ్రామసభలు జరగనున్నాయని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి సోమవారం తెలిపారు. మంగళవారం అడివెంల, కోమటిపల్లి, ఉయ్యాలవాడ, కుంచమర్తి, 22న బొల్లంపల్లి, నాణ్యతండా, లోయపల్లి, పర్సాయపల్లి, 23న కోడూరు, వేల్పుచర్ల, కాసర్లపహాడ్, కొమ్మాల, 24న అర్వపల్లి, రామన్నగూడెం, తిమ్మాపురం, జాజిరెడ్డిగూడెం, సూర్యనాయక్‌తండాలలో గ్రామ సభలు జరగనున్నాయని చెప్పారు.

నూతనకల్ : పథకాల లబ్ధిదారులను గుర్తించడం కోసం మంగళవారం నుంచి ఈ నెల 24 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సునీత తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సర్వే ద్వారా గుర్తించిన లబ్ధిదారులను గ్రామసభల్లో తెలియపర్చనున్నట్లు తెలిపారు. అర్హత ఉండి పేరు రాని వారు గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మంగళవారం చిల్పకుంట్ల, మాచనపల్లి, టీక్యాతండా, పెద నెమిల, 22న బిక్కుమళ్ల, మిర్యాల, వెంకెపల్లి, బక్కహేమ్లాతండా, 23న కొత్తతండా, లింగంపల్లి, తాళ్లసింగారం, నూతనకల్, సోమ్లాతండా, 24న అల్లునూరు, దిర్శనపల్లి, ఎర్రపహాడ్, యడవెల్లిలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను గుర్తించడం కోసం మంగళవారం నుంచి ఈ నెల 24 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మంగళవారం చిన సీతారాంతండా, దుబ్బతండా, జల్మాలకుంటతండా, నాగులపహాడ్, చెట్లముకుందాపురం, నారాయణగూడెం, న్యూబంజారాహిల్స్ తండా, రంగయ్యగూడెం, 22న ధర్మాపురం, మాచారం, మహ్మదాపురం, తంగెళ్లగూడెం, గూడెపుకుంట తండా, మేగ్యాతండా, మొర్సకుంట తండా, సింగారెడ్డిపాలెం, 23న అనంతారం, దూపహాడ్, పెన్‌పహాడ్, పొట్లపహాడ్, అన్నారం బ్రిడ్జి, చినగారకుంట తండా, దోసపహాడ్, లింగాల, 24న అనాజీపురం, గాజులమల్కాపురం, భక్తాళాపురం, చీదెళ్ల, అన్నారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

చివ్వెంల : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పథకాల అమలుపై గ్రామస్థాయిలో ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న చివ్వెంల, ఐలాపురం, జి.తిరుమలగిరి, గాయంవారిగూడెం, ఎంజీ నగర తండా, సూర్యానాయక్‌తండా, గుంపుల, రోళ్లబండం తండా, 22వ తేదీన వట్టిఖమ్మంపహాడ్, అక్కలదేవిగూడెం, గుంజలూరు, ఉండ్రుగొండ, బద్యాతండా, పాశ్యానాయక్‌తండా, తుల్జారావుపేట, వల్లభాపురం, 23వ తేదీన బి.చందుపట్ల, పాండ్యానాయక్‌తండా, మోదిన్‌పురం, మున్యానాయక్‌తండా, భీమ్లాతండా, రాజుతండా, తిమ్మాపురం, లక్ష్మణ్‌నాయక్‌తండా, 24వ తేదీన మొగ్గయ్యగూడెం, జయరాంగుడితండా, వాల్యతండా, పులితండా, జగనాతండా, సేవాలాల్ తండా, పిల్లల జెగ్గుతండాల్లో గ్రామ సభలు జరుగనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో గత కొద్ది రోజులుగా నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల సర్వేల్లో గుర్తించిన వారి పేర్లను గ్రామసభలో చదివి వినిపించనున్నట్లు తెలిపారు.

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కడియం పరమేశ్వర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సంబంధించి ఈ నెల 21వ తేదీ నుంచి 24 వరకు ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

భానుపురి : ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సూర్యాపేట పట్టణంలో ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాలుగు రోజులపాటు జరుగుతున్న మహాసభల సందర్భంగా మొదటి రోజు 25న భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, దండా వెంకటరెడ్డి, మేకనబోయిన శేఖర్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు సాయికుమార్, పిండిగ నాగమణి, చిన్నపంగి నరసయ్య, షేక్ జహంగీర్, అర్వపల్లి లింగయ్య పాల్గొన్నారు.



సూర్యాపేటలో ఫండ్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్న మల్లు నాగార్జున రెడ్డి, నాయకులు

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

తుంగతుర్తి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, పల్లా సుదర్శన్, జాజుగాల్ల ముత్తయ్య, మేడే ప్రభాకర్, నాగయ్య, మల్లయ్య, లింగయ్య, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

ఆత్మకూర్ (ఎస్) : కొందరి అనాగరిక చర్యల వల్ల సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గౌరవం దెబ్బతింటుందని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు బొల్లెద్దు వెంకన్న అన్నారు. గత నెలలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం రాములుపై దాడి చేసి, విద్యార్థి కాళ్లు మొక్కించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం తుమ్మల పెన్‌పహాడ్‌లోని ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు జరగడం శోచనీయమని అన్నారు. ఫాసిస్టు శక్తులు గురు శిష్య బంధానికి మసి పూసే ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి. వెంకన్న, శ్యామ్ కుమార్, నరేందర్ రెడ్డి, శ్రీలక్ష్మి, గోపిరెడ్డి, ప్రశంస, పరమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

తుంగతుర్తి : రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడ జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కంబాల రాములుపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్‌టీయూ, డీటీఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ, డీటీఎఫ్ నాయకులు సుధీర్‌రెడ్డి, వెంకటమల్లు, భాస్కర్, సహదేవ్, యాకయ్య, కృష్ణవేణి, రాజన్న, రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములుపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, నలమాస శ్రీనివాస్, పేరం ముత్తయ్య, మెంతబోయిన సైదులు, ఎల్క శ్రీనివాస్‌రెడ్డి, ఇక్బాల్, బాదం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ముకుందాపురం పాఠశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

మద్దిరాల : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడిపై అయ్యప్పస్వాములు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రేపాక లింగయ్య అన్నారు. తెలంగాణ విద్యా పరిరక్షణ, ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు సోమవారం ముకుందాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. విద్యార్థి కాళ్లు మొక్కించడం, దాడి చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోచిష్ణు కుమార్, ఉప్పు క్రిష్టయ్య, బుస్సా వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాస్‌రెడ్డి, బి.తిరుమలేష్, కొరివి మధు, ఎండీ అలీం తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేత

తిరుమలగిరి : రాఘవపురం ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఉద్యోగం సాధించిన టీచర్ మహేష్ తొలి వేతనంతో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శాంతయ్య చేతుల మీదుగా యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. టీచర్ మహేష్‌ను ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ అశోక్, ప్రధానోపాధ్యాయుడు ఎల్.రామ్‌దన్, సీఆర్‌పీలు జి.సోమేశ్వర్, జె.సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్ అమృత పాల్గొన్నారు.

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిపై ఫిర్యాదు

నూతనకల్ : మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగపై రామ్మూర్తి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంగాదరి లక్ష్మీకాంత్, పాల్వాయి నాగరాజు, పరశురాములు, మల్లయ్య పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ ప్రదర్శన

తుంగతుర్తి : పోలీసుల పనితీరు, ప్రవర్తన, స్పందించిన విధానం తదితర అంశాలపై ప్రజలు తమ అభిప్రాయం తెలపాలని తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ పద్ధతిని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రుద్ర క్రాంతికుమార్, పోలీసు సిబ్బంది వెంకన్న, సతీష్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

బడి బయటి పిల్లల గుర్తింపు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిధిలోని మర్రికుంట తండాలో ఇటుక బట్టీల వద్ద ఉన్న చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని సీఆర్‌పీలు సోమేశ్వర్, సత్యనారాయణ కోరారు. సోమవారం బడి బయటి పిల్లల సర్వేలో భాగంగా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

నూతనకల్ : 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలను బడిలో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని మండల విద్యాధికారి రాములు నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గ్రామాల్లో బడి బయట పిల్లలను గుర్తించడం కోసం నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు తాడూరి వీరస్వామి, బొడ్డుపల్లి జానకి రాములు, కనకం రవీందర్ పాల్గొన్నారు.